# జయ జయహే..

## -సంబురంగా అవతరణ వేడుకలు



అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి



పరేడ్ గ్రౌండ్‌లో ఆద్యంతం ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**హైదరాబాద్, జూన్ 2 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నగరంలో కన్నుల పండువగా జరిగాయి. సోమవారం ఉదయం పరేడ్‌గ్రౌండ్స్‌లో సంబరాలు కొనసాగాయి. ఉదయం గన్ పార్కులో మంత్రులతో కలిసి వెళ్లిన సిఎం రేవంత్‌రెడ్డి నివాళులు అర్పించారు. అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తారు. అక్కడ కనువిందుగా సాగిన పోలీసు బలగాల పరేడ్, మార్చ్ పాస్ట్ జరిగింది. ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందించిన పోలీసు సిబ్బందికి, ఉత్తమ కాంటింజెం ట్లకు అవార్డులను ప్రధానం చేశారు. ఈ వేడుక లకు ముఖ్యఅతిథిగా జపాన్‌లోని కితక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేజీ హాజరయ్యారు. వేడుకల సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అవతరణ వేడుకల సందర్భంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు సంబురం గా జరిగాయి. మరోవైపు అన్ని ప్రభుత్వ కార్యాలయాలను అందంగా అలం కరించారు. రంగు రంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.



# హైదరాబాద్ వార్త

# ప్రైవేట్ బడుల్లో భద్రత ఎంతా?

- -అపార్టుమెంట్‌లు ,ఇరుకు గదుల్లో పాఠ్యాంశాల బోధన
- -చాలా పాఠశాలల్లో కనిపించని క్రీడా మైదానాలు
- -రాజకీయ ఒత్తిళ్లతో అడ్డగోలుగా అనుమతులు
- -చూసీచూడనట్లుగా విద్యాశాఖ అధికారులు
- -అనుకోని సంఘటనలు జరిగినప్పుడే హడావిడి
- -మరికొద్దిరోజుల్లో ప్రారంభం కానున్న పాఠశాలలు




**హైదరాబాద్, జూన్ 2,ప్రభాతవార్త:**

జూన్ వచ్చేసింది..కొద్దిరోజుల్లో స్కూళ్లు మళ్లీ పున:ప్రారంభం కానున్నాయి. ఇటీవల నగరంలో చోటుచేసుకుంటన్న అగ్నిప్రమాదాల నేపథ్యంలో ప్రైవేట్ స్కూళ్లు పేరెంట్స్‌కు టెన్షన్ పెట్టిస్తున్నాయి. దీంతో ప్రైవేట్ పాఠశాలల్లో భద్రత, గతంలో జరిగిన పలు సంఘటనలను చూస్తే తల్లిదండ్రుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల భద్రత విషయం పెద్దగా పట్టించుకోకుండా పాఠశాలకు పంపుతున్నారు. ఏదైనా అనుకోని అగ్నిప్రమాదం జరిగితే వారి భద్రత ఎంత వరకు పదిలం అనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. ముందు జాగ్రత్తలు తీసుకుంటే బడిలో బాల్యానికి భరోసా ఉంటుందని పలువురు విద్యారంగ నిపుణు తెలుపుతున్నారు. నగరంలో జిప్లస్ నుండి మొదలుపెడితే జీప్లస్4వరకు బహుళ అంతస్తుల్లో ప్రైవేట్ ప్రైవేట్ పాఠశాలలను నిర్వహిస్తున్నారు. ఇరుకు గదుల్లో, కనీసం వాహనం కూడా లోపలికి వెళ్లలేని ప్రాంతాల్లో బహుళ అంతస్తుల భవనాల్లో పాఠశాలలను నిర్వహిస్తు వేలమంది విద్యార్థులను ఇరుకు గదుల్లో కుక్కుతున్నారు. దీంతో ఇలాంటి భవనాల్లో అనుకోని పరిస్థితుల్లో అగ్నిప్రమాదాలు జరిగితే విద్యార్థులు బయటపడే మార్గాలు మాత్రం కనిపిస్తలేవు. పాఠశాలలు గుర్తింపు తీసుకునే సమయంలో, రెన్యూవల్ సమయంలో మాత్రమే ఫైర్‌సేఫ్టీ సర్టిఫికేట్ తీసుకుంటున్నారు. చాలా ప్రాంతాల్లో అధికార విపక్షాలకు చెందిన రాజకీయ నాయకులు, వారి అనుచరులే యాజమాన్యాలుగా ఉడటంతో వారి నుండి వచ్చే వత్తిడితో నామమాత్రపు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది.

**నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి ..**

అగ్నిప్రమాద సందర్భాల్లో ఎలా వ్యవహరించాలో చాలా విద్యాసంస్థల్లో కనీస అవగాహన కార్యక్రమాలు నిర్వహించట్లేదు. బహుళ అంతస్తుల భవనంలో విద్యాసంస్థ నడపాలంటే ఆభవనం చుట్టూ అగ్నిమాపక వాహనం ప్రయాణించే స్థలం ఉండాలి. కానీ నగరంలోని చాలా సంస్థల భవనాలు దీనికి విరుద్ధంగా ఉన్నాయి. ప్రైవేట్ స్కూళ్లతో పోల్చితే ప్రభుత్వ పాఠశాలలోలనే విశాలమైన భవనాల్లోనే ఉన్నాయి. అయితే వీటిల్లో వసతుల విషయానికొస్తే అరకొరగానే ఉన్నాయి. 80శాతం భవానాల్లో అగ్నిప్రమాద నివారణ పరికరాలు లేవు. గ్రేటర్ పరిధిలో 30శాతం ప్రైవేట్ స్కూళ్లు మెరుగైన వసతులతో కొనసాగుతుండగా 70శాతం పాఠశాలలు ఇరుకు గదుల్లో కొనసాగుతున్నాయి. నాలుగైదు అంతస్తుల భవనం ఉన్నప్పటికీ కనీసం విశాలమైన మెట్లు మార్గం కూడా ఉండటం లేదని, పిల్లలు ఆడుకోవడానికి కనీసం ఆట స్థలాలు కూడా అదుబాటులో లేవని ఆరోపిస్తున్నారు.

# నగరాభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలి

## -జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ

**హైదరాబాద్, జూన్ 2,ప్రభాతవార్త:**

నగరాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ అన్నారు. ఈమేరకు సోమవారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఆవిర్భావ వేడుకలకు మేయర్ విజయలక్షి ్మ ,డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, కమీషనర్ ఆర్.వి. కర్ణన్‌లు హాజరుకాగా మేయర్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు, స్వాతంత్ర సమరయోధులకు, తెలంగాణ ఉద్యమకారులకు, కార్పొరేటర్లకు, ఇతర ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ పోరాటంలో ఎందరో తమ ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడి అసువులు బాసారని, వారందరిని స్మరిస్తూ, నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో పయనించేలా రాష్ట్ర అభివృద్ధికి, జీహెచ్ఎంసీ అబివృద్ధికి అందరం సమిష్టిగా అంకితభావంతో పని చేద్దామని కోరారు. అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్ శానిటేషన్, వెటర్నరీ, ఎంటమాలజి కార్మికులకు పి.పి.ఈ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎంసీలో చేపట్టిన, చేపడుతున్న హెచ్.సిటీ, ఎస్.ఆర్.డి.పి, ఎస్.ఎన్.డి.పి, డిసిల్టింగ్, సుందరీకరణ, వాటర్ లాంగిగ్, కమ్యునిటీ డెవలప్మెంట్, స్కిల్ డెవలప్మెంట్, పి.ఎం స్వానిధి, ఫుడ్ సేఫ్టీ, అర్బన్ బయోడైవర్సిటీ తదితర కార్యక్రమాల పై క్లుప్తంగా వివరించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ లు స్నేహ శబరిష్, రఘు ప్రసాద్, వేణు గోపాల్, సుభద్ర దేవి, నళిని పద్మావతి, గీతా రాధిక, యాదగిరి రావు, అశోక్ సామ్రాట్, సిసిపి శ్రీనివాస్, సిఈ సహదేవ్ రత్నాకర్, అడిషనల్ సిసిపి లు వెంకన్న, ప్రదీప్, ఈవిడిఎం అడిషనల్ ఎస్.పి శ్రీనివాస్, ఏసిపి సుదర్శన్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మావతి, మహేష్ కులకర్ణి, సిటిఓ శ్రీనివాస్, అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఓ.ఎస్ డి అనురాధ పాల్గొన్నారు.



కార్మికులకు కిట్‌లు పంపిణీ చేస్తున్న మేయర్ విజయలక్ష్మీ, డిప్యూటీ మేయర్ శ్రీలతారెడ్డి, కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తదితరులు

# విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలి

- -బాగా పనిచేసే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు సన్మానం, సర్టిఫికేట్లు
- -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఉస్మాన్‌గంజ్ ప్రభుత్వ పాఠశాలలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు

**హైదరాబాద్, జూన్ 2,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానందున ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకొని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఈమేరకు సోమవారం సుల్తాన్ బజార్, ఉస్మాన్ గంజ్ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను కలెక్టర్ సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ సుల్తాన్ బజార్‌లో ఇటీవల నూతనంగా నిర్మించన పాఠశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించడం జరిగిందని, పాఠశాల విద్యార్థులతో కళకళలాడేలా చుట్టుపక్కల బస్తీల లోని పిల్లలు ఎక్కువగా పాఠశాలకు వచ్చే విధంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాఠశాలల్లోని సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం, బస్తీలలోని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వారి పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా త్వరలో చేపట్టబోయే బడిబాట కార్యక్రమంలో కూడా విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. బాగా పనిచేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులకు సన్మానం తో పాటు సర్టిఫికెట్లను ఇవ్వనున్నట్లు తెలిపారు. సుల్తాన్ బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనం పనులకు నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు చేపట్టకపోవడంతో సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలోని చెత్తాచెదారం తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని అలాగే విద్యార్థుల క్రీడలకు అనువుగా ఉండే విధంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. పాఠశాలలో మరమ్మత్తులు చేపట్టి పాత భవనానికి కూడా పెయింటింగ్స్ వేయించి జూన్ 12 నాటికి అందుబాటులో ఉంచాలని ప్రహరీ గోడ తో పాటు ఎంట్రన్స్ గేటుకు మంమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. తదుపరి ఉస్మాన్ గంజ్ లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సందర్శించి రెండు విభాగాల్లో ఉన్న పాత భవనాలను సత్వరమే తొలగించి నూతన భవనాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో గతంలో చేపట్టిన పనులు ఆసంపూర్తిగా ఉండటంతో కాంట్రాక్టర్ కు నిధులు చెల్లించవద్దని ఉపాధ్యాయులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ వెంకటేశ్వర్లు, ఏడి శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షఫీమియా, డిఈ ఆశీర్వాదం, ప్రధానోపాధ్యాయులు మాధురి, విజయలక్ష్మి, శోభ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సరస్వతి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాలాలపై హైడ్రాకు 23 ఫిర్యాదులు



హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న అడిషనల్ డైరెక్టర్ పాపయ్య

**హైదరాబాద్, జూన్ 2,ప్రభాతవార్త:**

హైడ్రా ప్రజావాణికి 23 ఫిర్యాదులందాయి. సోమవారం బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 70 శాతం ఫిర్యాదులు నాలాలపైనే వచ్చాయి. మిగతావి ఎప్పటిలాగే రహదారులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపైన ఉన్నాయి. సికింద్రాబాద్, తిరుమలగిరి, భూదేవినగర్‌లోని సాయిదత్తా గార్డెన్స్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఉద్దేశించిన 225 గజాల స్థలం కబ్జా అయ్యిందని స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. 2004లోనే జీహెచ్‌ఎంసీకి ఆ స్థలాన్ని ఇచ్చి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరినా.. ఫలితం లేకపోయిందని వాపోయారు. శేరిలింగంపల్లి మండలంలోని ఖానామెట్ విలేజ్‌లో 11/20, 11/21 సర్వే నంబర్లలో 1983లో గురుకుల ట్రస్టు లే ఔట్ వేశారని అందులోని ప్లాట్లతో పాటు.. రహదారులు కబ్జాకు గురయ్యాయని స్థానికులు ఫిర్యాదుచేశారు. అలాగే బేగంపేటలోని చికోటి గార్డెన్స్ ప్రాంతంలో నాలా కుంచించుకుపోవడంతో బృందావన్ అపార్టుమెంట్‌లోకి వరద నీరు వచ్చి చేరుతోందని నివాస ప్రాంతాల్లోకి వరద నీరుచేరకుండా చూడాలని అపార్టుమెంటు వాసులుఫిర్యాదు చేశారు. కూకట్‌పల్లిలోని రంగధాముని చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఆక్రమణలతో పాటు.. ఈ చెరువునుంచి ఐడీఎల్ చెరువుకు వెళ్లే నాలా కూడా కబ్జా జరిగిందని స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో భారీ వర్షాలు కురిసినప్పుడు 7 కాలనీలకు వరద ముప్పు పొంచి ఉంటోందని వాపోయారు. వెంటనే ఆక్రమణలను తొలగించి వరద నీరు సాఫీగా వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. హస్మత్‌పేట నాలా పికెట్ నాలాలు కుంచించుకుపోవడంతో బేగంపేట పరిసరాల్లో పాయిగా కాలనీ, విమాన్ నగర్, బీహెచ్ ఈఎల్ కాలనీ, అవంతి కాలనీ, రసూల్‌పురా బస్తీ వరద నీటిలో చిక్కుకుంటున్నాయని స్థానికులు ఫిర్యాదుచేశారు. సైదాబాద్, బాలాజీనగర్‌లో మురుగు, వరద కాలువలు కబ్జాకు గురయ్యాయని బాలాజీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. ఓవైసీ ఆసుపత్రి వద్ద చెరువు నిండితే ఆ వరద ఆదర్శ్‌నగర్ మీదుగా సరూర్‌నగర్ చెరువుకు చేరాల్సి ఉండగా.. వరద కాలువ కుంచించుకుపోవడంతో బస్తీలు నీట మునుగుతున్నాయని పేర్కొన్నారు.

# మలక్ పేట్‌లో వాహనాల రాకపోకలు ప్రారంభం

## -యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేసిన అధికార యంత్రాంగం



మలక్ పేటలో ప్రయాణిస్తున్న వాహనాల దృశ్యం

**మలక్ పేట ,జూన్ 2 ,ప్రభాతవార్త:** మలక్ పేట రైల్వే స్టేషన్ వెంబడి నల్గొండ చౌరస్తా నుంచి యధావిధిగా వాహనాల రాకపోకలు ప్రారంభం అయ్యాయి. మలక్ పేట రైల్వే స్టేషన్ వెంబడి నల్గొండ చౌరస్తా వరకు మురుగునీరు రోడ్లపై పొంగి ప్రవహించడంతోయుద్ధ ప్రాతిపదికన అధికార యంత్రాంగం సమిష్టిగా పనిచేసి మరమ్మతు పనులు పూర్తి చేయడంతో సోమవారం వాహనాలు రాకపోకలు సాఫీగా కొనసాగాయి. శుక్రవారం నుంచి మలక్ పేట్ రైల్వే స్టేషన్ వెంబడి నల్గొండ చౌరస్తా వరకు రోడ్లపై మురుగునీరు పొంగి ప్రవహించడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడి ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. పెద్ద ఎత్తున ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో పరిస్థితి యొక్క తీవ్రతను తెలియజేసింది. దీంతో శనివారం హైడ్రా కమిషనర్ రంగనాథ్, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ , జలమండలి ఇడి మయాంక్ మిట్టల్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ తదితర ఉన్నతాధికారులతో కలిసి మలక్ పేటలో పర్యటించి పరిస్థితిని సమీక్షించి యుద్ధ ప్రాతిప దిక మరమత్తు పనులు చేపట్టాలని వారు అధికార యంత్రాంగానికి ఆదేశించడం జరిగింది. కాగా మరమ్మత్తు పనులు అత్యంత వేగవంతంగా చేపట్టడంతో సోమవారం మలక్ పేట్ రైల్వే స్టేషన్ వెంబడి నల్గొండ చౌరస్తా నుంచి వాహనాలు రాకపోకలు మరల ప్రారంభం అయ్యాయి.

## మేక మేత కోసం వెళ్లిన అన్నదమ్ములను.. రైలు ఢీకొని మృతి

**హైదరాబాద్, జూన్ 2 ప్రభాతవార్త :** యాకత్‌పురాలో విషాదం చోటు చేసుకుంది. మేక మేత కోసం వెళ్లిన అన్నదమ్ములు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతి చెందిన సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఆర్. ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం..యాకత్‌పురా ప్రాంతానికి చెందిన మహ్మద్ కమల్ కుమారులు మహ్మద్ షాబుద్దీన్ (26) ఎలక్ట్రికల్ షాపులో వర్కర్‌గా పనిచేస్తున్నాడు. మరో కుమారుడు మహ్మద్ ఫైజల్ (21) వెల్డింగ్ వర్కర్ పనిచేస్తున్నాడు. యాకత్‌పురాలో రైలు పట్టాల సమీపంలోనే వీరు నివాసం ఉంటున్నారు. ప్రతి రోజూ లాగానే సోమవారం ఉదయం వీరిద్దరు మేక మేత (గడ్డి)కోసం పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. రైల్వే పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# టిటిడి శ్రీవారి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు అంకురార్పణతో ప్రారంభం

**సైఫాబాద్, జూన్ 2 పభాతవార్త:** హిమాయత్ నగర్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానములు (టిటిడి) బాలాజీ భవన్‌లోని కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం 20వ వార్షిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని సోమవారం సాయంత్రం దేవాలయంలో అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనాయి. మంగళవారం నుంచి 7వ తేదీ వరకు అత్యంత వైభవంగా అంగరంగా వైభవంగా కన్నుల పండువలాగా నిర్వహిస్తున్నారు. టిటిడి ఆధ్వర్యంలో డోనర్ త్రినాథ్‌బాబు సహకారంతో బ్రహ్మోత్సవాలు గతంలో ఏన్నడు లేనంత విధిగా శోభాయమానంగా ఏర్పాట్లు పూర్తైనాయి. దేవాల యంలో లోపల, బయట పండ్లు, పూలు, కొబ్బరిబొండాలు, విద్యుత్ దీపాలాంకరణతో సుందరమయంగా అందంగా తీర్చిదిద్దారు. అంతేకాకుండా శ్రీవారి భారీ ఫోటోను దేవాలయం ఎదురుగా ఏర్పాటు చేశారు. హిమాయత్‌నగర్ మొత్తం ఆధ్యాత్మిక ప్రాంతంగా మారింది. అంకురార్పణలో ఎఇవో యు.రమేష్, డోనర్ త్రినాథ్‌బాబుతోపాటు అధికారులు, పూజారులు, వేదపం డితులు, అర్చకులు పాల్గొన్నారు. 3వ తేదీ మంగళవారం ఉదయం 6 గంటలకు ధ్వజారోహణం జరుగుతుందని, 10 గంటలకు శేషవాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి ఊరేగింపు కార్యక్రమం పురవీధుల్లో ఘనంగా జరుగుతుందని ఎఇవో అన్నారు. అలాగే రాత్రి 8 గంటలకు హనుమంత వాహనంపైన శ్రీవారి ఊరేగింపు ఉంటుందిని, 4వ తేదీ బుధవారం ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనంపై శ్రీవారి ఊరేగింపు, 10 గంటలకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 6 గంటలకు చంద్రవాహనంపై శ్రీవారి ఊరేగింపు కొనసాగుతుందని రమేష్ తెలిపారు. అలాగే 5వ తేదీ గురువారం ఉదయం 8 గంటలకు గజ వాహనంపై శ్రీవారి ఊరేగింపు పురవీధుల్లో ఉంటుందని, 10 గంటలకు శాంతి కళ్యాణం, రాత్రి 8 గరుడ వాహనంపై ఊరేగింపు జరుతుందని, 6వ తేదీ ఉదయం 8 గంటలకు రథోత్సవం, సాయంత్రం అశ్వ వాహనంపై ఊరేగింపు జరుగుతుందన్నారు. 7వ తేదీ బ్రహోత్సవాలు ముగింపు జరుగుతుందని, ఈ సందర్భంగా శ్రీవారి కి మహాపూర్ణాహుతి, సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం, రాత్రి 9 గంటలకు ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని రమేష్ తెలిపా రు. శ్రీవారి కటౌట్లు, బ్యానర్లు ఏర్పాట్లు జరుగుతున్నాయని, అలాగే ఇతర అధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రతి రోజు ఉద యం, మధ్యాహ్నం, సాయంత్రం తీర్థప్రసాదాలతోపాటు అన్నప్రసాద వితరణ భక్తులకు కొనసాగుతుందన్నారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ప్రతినిధులు హరిబాబు, శ్రీనివాసప్రభు, శ్రీనివాస మణకంఠ, నిరజా, లక్ష్మీపతి, బ్రహ్మోత్సవాల కంకణ బట్టర్ కె.కృష్ణా మాచార్యులు పాల్గొన్నారు.



అంకురార్పణ సందర్భంగా పూజల్లో పాల్గొన్న ఎఇవో రమేష్. చిత్రంలో డోనర్ త్రినాథ్‌బాబు

## అత్యాధునిక వసతులతో కాన్ఫరెన్స్‌హాల్ : జిఎం.అరుకుమార్



రైల్ నిలయంలో కాన్ఫరెన్ స హాల్‌ను ప్రారంభిస్తున్న దక్షిణ మధ్య రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్

**కంటోన్మెంట్,జూన్ 2 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ రైల్ నిలయం లోని దక్షిణ మధ్య రైల్వేలో అత్యాధునీక వసతులతో ఏర్పాటు చేసిన కాన్ఫరెన్ స హాల్‌ను సోమవారం ఎస్.సిఆర్ జిఎం.అరుకు మార్ జైన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూని యన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సి.హెచ్.శంకర్ రావ్, ఎంప్లాయిస్ సంఘ్ నేత ఎం.భరణి బానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణతో లబ్ధి పొందింది రాజకీయనాయకులు మాత్రమే

**-టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా**



సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

**ముషీరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** వందలాది మంది విద్యార్థుల బలి దానాలతో, ఆత్మార్పణతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో లబ్ధి పొందింది కేవలం రాజకీయ నాయకులు మాత్రమేనని, పేద వారి బతుకులలో మార్పు రాలేదని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా వ్యాఖ్యానించారు. సోమవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ ప్రచారం చేసి, తెలంగాణ మేమే తెచ్చామంటూ చెప్పు కుంటూ పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ దోపిడీలో దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ మేమే ఇచ్చాము అంటూ, అమలుకానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీతో కూడా ప్రజలకు ఒరిగిందేమీ లేదని, అమరుల త్యాగాలు బూడిదలో పోసిన పన్నీరుగా మిగిలిందని అన్నారు. ఎప్పటికైనా తెలంగాణ హక్కుల కోసం పోరాడేది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్ర మేనని, తెలంగాణ అభివృద్ధిలో కానీ, పురోగతిలో కానీ, ప్రజా సంక్షేమంలో కానీ ఆదర్శంగా నిలబడేది తెలుగుదేశం పార్టీ మాత్ర మేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అమర వీరుల కు నివాళులర్పించారు. ఈ సమావేశంలో నల్లెల్ల కిషోర్, పి. బాలరాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్‌లో తెలంగాణ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు



జవహర్‌నగర్‌లో ముఠానరేశ్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

**చిక్కడపల్లి, జూన్ 2 ప్రభాతవార్త:** జవహర్‌నగర్‌లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముఠా నరేష్ ఆధ్వర్యంలో సోమవారం సహా రా బేకరీ ఎదురుగా తెలంగాణ రాష్ట్ర అవతరా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాకేష్, శ్రీకాంత్, నేతలు ఎర్రం శ్రీనివాస్ గుప్తా, ఎండి గౌస్, జహంగీర్, వెంకటేష్, హనుమంతు, గడ్డమీద శీను పుట్ట నవీన్ యాదవ్, ఎస్టీ ప్రేమ్, సంతోష్, పాశం రవి, సుధాకర్, గోవింద్, సిహెచ్ వంశీ, సురేష్, అరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీ నూతన సంక్షేమ సంఘం ఎన్నిక..

**నిజాంపేట్, జూన్ 2, ప్రభాతవార్త**

బాచుపల్లి మండల ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం జనరల్ బాడీ సమావేశంలో సోమవారం కొత్త నాయకత్వాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఛైర్మన్ గా సయ్యద్ సలీమ్, అధ్యక్షుడిగా సయ్యద్ ఖలీల్ అహ్మద్ ఖాన్, జనరల్ సెక్రటరీగా ఎం.ఏ.నబీ షర్ఫీ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సయ్యద్ షకీల్, సలహాదారులుగా సయ్యద్ ఫరూఖ్, ఎండి. జహంగీర్, ఎండి. మొయినుద్దీన్, ఎండి. జహంగీర్, వైస్ ప్రెసిడెంట్లుగా మొహమ్మద్ సలీమ్, అబ్దుల్ ఖలీల్, సయ్యద్ అక్బర్, పాషా భాయ్, ఎండి. సలీమ్, సయ్యద్ హబీబ్, జాయింట్ సెరెటరీలుగా ఎండి. అల్తాల్, ఎండి. షర్ఫుద్దీన్, సయ్యద్ షానవాబ్, షంషుద్దీన్, ఎండి. షకీల్, ఖాజా పాషా, ఎండి. మున్నా, ఎండి. అలీ, కోశాధికారిగా మొహమ్మద్ సగీర్ లు ఎన్నికయ్యారు.

# బోనాల ఉత్సవాల కమిటీ కార్యాలయ ప్రారంభం



నూతన కార్యాలయంలో మాట్లాడుతున్న ఛైర్మన్ కే. చంటిబాబు, ఉస్మాన్ బీన్.

**మెహదీపట్నం, జూన్ 2, ప్రభాతవార్త :** గోల్కొండ శ్రీ జగదాంబికా అమ్మవారి బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని బోనాల ఉత్సవాల కమిటీ ఛైర్మన్ కె చంటిబాబు తెలిపారు. బోనాల ఉత్సవాలకుంబంధించిన నూతన కార్యాలయాన్ని లంగర్ హౌస్ లో కాంగ్రెస్ పార్టీ కార్వా నియోజకవర్గ ఇన్ ఛార్జ్ ఉస్మాన్ బిన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కె.చంటిబాబు, ఉస్మాన్ బిన్ లు మాట్లాడుతూ.. ఆషాడ మాస బోనాల ఉత్సవాలు మొట్టమొదటిసారిగా చారిత్రాత్మకమైన గోల్కొండ కోట నుంచే ప్రారంభమవుతాయి అన్నారు. లక్షలాదిమంది భక్తులు గోల్కొండకు చేరుకొని అమ్మవారిని దర్శించుకోవడం జరుగుతుందని, బోనాల ఉత్సవాలలో ఎలాంటి ఇబ్బందులు భక్తులకు తలెత్తకుండా అధికారుల సమన్వయంతో ముందుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో బోనాల ఉత్సవాల కమిటీ సభ్యులు ఎరుకల సంతోష్ కుమార్ గౌడ్, ఏ ప్రదీప్ కుమార్, శ్రీకాంత్, సింగోజి యాదగిరి, పి సర్వేశ్ కుమార్, డి అనిత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్, ఆకుల చంద్రశేఖర్, బిజ్జా దుర్గాప్రసాద్, సంతోష్ గౌడ్ లు ఉన్నారు.



కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేస్తున్న సిఈఓ మధుకర్ నాయక్,జాయింట్ సిఈఓ పల్లవి,సూపరిండెంట్లు దేవేందర్,మహేందర్, ఉమా శంకర్ తదితరులు



బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్ వద్ద తెలుగు తల్లికి నివాళులర్పిస్తున్న జంపనప్రతాప్ తదితరులు



బోయిన్‌పల్లి మార్కెట్ యార్డులో జాతీయ జెండాను ఎగరవేస్తున్న ఛైర్మన్ ఆనంద్ బాబు, దేవుడు తదితరులు



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 7వ వార్డు లాల్‌బజార్‌లో జాతీయజెండాను ఎగరవేస్తున్న గజ్జెల నాగేశ్ తదితరులు



సనత్ నగర్ బస్టాప్ వద్ద జాతీయ జెండాను ఎరవేస్తున్న కార్పోరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి తదితరులు



సితాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్



దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



మున్సిపల్ ఆఫీస్ ముందు జెండా వందనం చేస్తున్న అధికారులు,తదితరులు



ప్రగతి నగర్ లోని శ్రీ మంకీస్ సర్కిల్ దగ్గం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సంబరాల్లో పాల్గొన్న నాయకులు



గాజులరామారం డివిజన్ జెండాను ఆవిష్కరిస్తున్న బిజెపి నాయకులు



బండ్లగూడ కార్పోరేషన్ వద్ద తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.



నార్సింగిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను జరుపుకుంటున్న బిఆర్ఎస్ నాయకుల దృశ్యం



గుడిమల్కాపూర్ చౌరస్తాలో కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు ఠాకూర్ జీవన్ సింగ్



తెలుగు విశ్వవిద్యాలయంలో జాతీయజెండా ఎగురవేస్తున్న ఉపాధ్యక్షుడు నిత్యానందరావు, రామమూర్తి తదితర సిబ్బంది



అశోక్‌నగర్ నగర గ్రంథాలయంలో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలో ప్రసంగిస్తున్న నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఉపేందర్‌రెడ్డి, చిత్రంలో కార్యదర్శి పద్మజ తదితరులు



బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థలో జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలో ప్రసంగిస్తున్న విద్య సంస్థల సీఈఓ ప్రొఫెసర్ లింబాద్రి



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మియాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద జాతీయజెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్లు




తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీసీ ఐక్య సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన భేరి రామచందర్‌యాదవ్



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మైలర్‌దేవ్‌పల్లి 2 డివిజన్ లో జాతీయ జండాను డివిజన్ ప్రెసిడెంట్ నూరెడ్డి వినయరెడ్డి ఆధ్వర్యంలో ఎగురవేస్తున్న బిజెపి నాయకులు



తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా బిజెపి రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పసుపుల సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎర్రబోడ చౌరస్తాలో జాతీయ పతాకం ఎగరవేస్తున్న బిజెపి నేతలు అసెంబ్లీ కన్వీనర్ పున్నమినేని మల్లేష్ యాదవ్ ,సత్యనారాయణ ముదిరాజ్ ,కోరని సదానంద్ సోల్కర్ రెడ్డి ,తదితరులు



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన డాక్టర్ దిడ్డి సుధాకర్



కిషన్‌బాగ్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కిషన్‌బాగ్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు సి.ఎస్.సాయి కిరణ్,



కొంపల్లి, దూలపల్లి కార్యాలయాలలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భముగా మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం



మింట్ కాంపౌండ్ లోని టిజిఎస్‌పిడిసిఎల్ ప్రధాన కార్యాలయంలో జెండావిష్కరణ చేస్తున్న సిఎండీ ముషారఫ్ ఫరూఖీ

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

## ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో స్వచ్ఛత ప్రతిజ్ఞ..

**దుండిగల్, జూన్ 2, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బంది అందరితో "స్వచ్ఛత ప్రతిజ్ఞ" చేయించారు. ప్రతి ఒక్కరూ ఇంటి నుండే తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చేసి మీ ఇంటికి వచ్చే స్వచ్ఛత ఆటోకి అందించాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేయవద్దని అలా వేసిన వారిపైన జరిమానా విధిస్తామని తెలియజేశారు. మున్సిపల్ స్వచ్ఛ ఆటో నుంచి వచ్చి చెత్తను మున్సిపల్ డంపింగ్ యార్డ్ వద్ద ఉన్నటువంటి డిఆర్‌సిసి వద్ద తడి చెత్త పొడి చెత్తగా వేరుచేసి తడి చెత్తను కంపోస్ట్ చేయడం జరుగుతుందని, పొడి చెత్తను రీసైక్లింగ్‌కి పంపడం జరుగుతుందని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు వర్షాకాలంలో భాగంగా ముందస్తుగా శుభ్రపరచాలని, దోమల వ్యాప్తి చెందకుండా ముందుగా యాంటీ లార్వా మందును నీళ్లు నిలువ ఉన్న ప్రదేశాలలో చల్లాలని సూచించారు. అదే విధంగా సాయంత్రం వేళలో ఫాగింగ్ చేయాలని, ప్రతి ఒక్కరూ శ్రమదానంలో భాగంగా మున్సిపల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా అందరూ మొక్కలు నాటాలని వణ



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

ముతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి పబ్లిక్ టాయిలెట్లు ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని, అదేవిధంగా మున్సిపల్ రోడ్స్, డ్రైనేజీలు రిపేర్లు చేయాలని వివరించినారు, ఆ తర్వాత మున్సిపల్ ఆఫీస్ నుండి గండిమైసమ్మ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి చౌరస్తా నందు మానవహారం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ లక్ష్మయ్య, రెవిన్యూ ఆఫీసర్ ప్రభాకర్, మున్సిపల్ ఇంజనీర్ సురేందర్ నాయక్, వార్డ్ ఆఫీసర్లు మెప్మా మహిళ గ్రూప్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## సోనియా గాంధీ వల్లనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది : రాజేష్ కుమార్

**చార్మినార్,జూన్ 2 ప్రభాతవార్త :** ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ వల్లనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కల నెల వేరిందని బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ అన్నారు.బహదూర్‌పుర నియోజకవర్గంలోని దూద్‌బౌలి చౌరస్తాలో సోమవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముజీబుల్లా షరీఫ్‌తో కలిసి ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.సోనియా గాంధీ చిత్ర పటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ సమావేశంలో



కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఇక్బాల్,జబ్బార్,మీర్ మహ్మద్ అలీషాన్,బారిఖాన్,నసీర్ ఖాన్,ఫారూఖీ, జాకీర్ హుస్సేన్,అశ్వాక్,జ్యోతిశెట్టి,బిలాల్,గులాంనబీ,డేనిస్,గణేష్,ప్రణయ్ పాల్గొన్నారు.పాల్గొన్నారు.

## పాతబస్తీలో అత్యంత వైభవంగా భవ్య కావడి యాత్ర



కావడి యాత్రకు సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేస్తున్న సంఘం ప్రతినిధులు

**చార్మినార్,జూన్ 2 ప్రభాతవార్త :** భాగ్యనగర్ కావడి సేవా సంఘం హైదరాబాద్-సికింద్రాబాద్ ఆధ్వర్యంలో జూలై నెల 27వ తేదీన భవ్య కావడి యాత్రను హైదరాబాద్ పాతబస్తీలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని సంఘం అధ్యక్షులు మాంగేరామ్ తాయల్ తెలిపారు.సోమవారం జరిగిన సమావేశంలో కావడి యాత్రకు సంబంధించిన బ్రోచర్‌ను సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణ మాసం సందర్భంగా కావడి యాత్రను నిర్వహించనున్నామని, జూలై నెల 27వ తేదీ ఉదయం 6 గంటలకు చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరం నుంచి భవ్య కావడి యాత్ర ప్రారంభమై పలు ప్రాంతాలలో కొనసాగిన అనంతరం శంషాబాద్ మంచిర్యాల గ్రామానికి దగ్గరలో ఉన్న ఓం ఫంక్షన్‌హాల్‌కు చేరుకుంటుందని ఆయన తెలిపారు. ఫంక్షన్ హాల్‌లో విశాల్ భండార్,శివ మహా జాగరణ కార్యక్రమాలు జరగనున్నాయని,ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడ అత్యంత వైభవంగా 28వ భవ్యకావడి యాత్రను నిర్వహించన్నామని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు కమల్ కిశోర్ మాలానీ,సురేంద్ర అగర్వాల్,సునీల్ అగర్వాల్,విజయ్ కుమార్ అగర్వాల్,పంకజ్ వర్మ,కుణాల్ గోయల్,భరత్ ఛాభ్రియా,మీనూ గుప్తా,నీలమ్ గోయల్,మహిళ అధ్యక్షురాలు రుబీ మిశ్రతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘరానా వాహన దొంగల అరెస్టు

**-రూ.12లక్షల విలువైన వాహనాల స్వాధీనం**

**-వివరాలు వెల్లడించిన ఆడిషనల్ డిసిపి సత్యనారాయణ**

**కుత్బుల్లాపూర్, జూన్ 2 ప్రభాతవార్త**

జల్సా కోసం ఒకరు దొంగగా మారగా వాహనాలను దొంగిలించి అమ్ముకునే మరో దొంగను కలిసి ఇద్దరు దొంగలను జీడిమెట్ల పోలీస్, సిసిఎస్ పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. బాలానగర్ డిప్యూటీ అడిషనల్ పోలీసు కమిషనర్ సత్యనారాయణ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సూరారంకాలనీకి చెందిన సూరారం కాలనీ సాయిబాబానగర్‌కు చెందిన నక్కా శ్రీనివాసరావు(32), బౌరంపేట్‌కు చెందిన మహ్మద్ సోయెబ్ (26)లు జల్సా కోసం ఒకరు, దొంగిలించిన వవాహనాలను అమ్ముకుని జీవనం సాగించాలనే ఉద్దేశంతో మరొకరు దొంగలుగా మారి నగర శివారు ప్రాంతాలలోని వివిధ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలలో గత ఏడు నెలలకాలంలో పెద్దఎత్తున వాహనాలను దొంగిలించి విక్రయించేవారు. ప్రధానంగా జీడిమెట్ల, సూరారం, పేట్‌బషీరాబాద్, బేగంపేట్, నెరెడ్‌మెట్, కుషాయిగుడ, షామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ల పరిధిలలో ఏడు నెలలకాలంలో సుమూరు రు.లు.12 లక్షల విలువగల వెర్నా హుండయ్‌కారు, ఎనమిది ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోట్రాలీలను దొంగిలించారు. వీరు ఎనమిది కేసులలో ఆరుమార్లు జైలుకు వెళ్లివచ్చారు. గత ఏడు నెలలుగా తప్పించుకుని తిరుగుతున్న వీరిద్దరిని జీడిమెట్ల పోలీస్ క్రైమ్‌సిబ్బందితోపాటు బాలలానగర్ సిసిఎస్ విభాగం పోలీసులు వలపన్ని అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు నెరస్థులతో నక్కా శ్రీనివాస్ కేవలం వాహనాలపై మక్కువతో దొంగతనాలకు పాల్పడుతూ జల్సా కోసం వినియోగించుకునేవాడని పోలీసులు తెలిపారు. ద్విచక్రవాహనం నడిపేటప్పుడు వర్షంవస్తే ఆ వాహనాన్ని అక్కడ పడేసి కనిపించిన ఆటోను దొంగిలించి వెళ్లిపోయేవాడని డిసిపి సత్యనారాయణ తెలిపారు. పలుకేసులలో దొంగిలించే వాహనాలను నడిపినన్ని రోజులు నడిపి వాటిని వదిలేసి మరోకొత్తదొంగతనానికి పాల్పడేవాడని తెలిపారు. ఈసందర్భంగా ఎడిసిపి సత్యనారాయణ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాల దొంగల బారిన పడకుండా తగు ముందుజాగ్రత్తలు తీసుకుంటూనే తాళం సరిగా పడింద లేదా అనే విషయాన్ని గుర్తించడంతోపాటు దొంగతనాలకు తావులేకుండా వుండే పార్కింగ్‌ప్రదేశాలను ఎంచుకుని వవాహదొంగల బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విలేకరుల సమావేశంలో బాలానగర్ సహాయ పోలీసు కమిషనర్ పి.నరేశ్‌రెడ్డి, జీడిమెట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్, జీడిమెట్ల డిటెక్ట్యూ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ ఎస్.కనకయ్య, సిసిఎస్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ రాజు, ఎస్ఐ పోచయ్య, గిరీష్, జీడిమెట్ల డిటెక్ట్యూ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌బాబు, కానిస్టేబుల్స్ ఈశ్వర్, అర్జున్, విశాల్, రాజ్‌కుమార్‌లు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యా బోధన చేయాలి:పవన్



కార్పొరేటర్ పవన్‌కుమార్‌ను సన్మానిస్తున్న సుధాకర్

**ఎల్.బి.నగర్ జూన్ 2 ప్రభాతవార్త:** ఉత్తమ బోధన చేసి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని చంపాపేట కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ శ్రీరామలింగేశ్వరకాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన యూరో కిడ్స్ ప్లే స్కూల్‌ను ఆదివారం కార్పొరేటర్లు పవన్‌కుమార్, మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు స్కూల్‌కు వచ్చే చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. నామమాత్రంగా పీజులు తీసుకోవాలన్నారు. చిన్నపిల్లలకు ఆట వస్తువులు నాణ్యత ప్రమాణాలతో నిర్మించడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో స్కూల్ మరింత అభివృద్ధి చెందాలన్నారు.కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం జోష్ణ, సుధాకర్ పాల్గొన్నారు.

## ప్రెస్ కాలనిలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్వేత మధుకర్‌రెడ్డి

**సైదాబాద్, జూన్ 2 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ ప్రెస్ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్వేత మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలను తప్పని సరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఇ శిరీష, కాలనీవాసులు దేవేందర్‌రెడ్డి, విజయ్ కుమార్, జితేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, డాక్టర్ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### పేదలందరికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలి: కార్పొరేటర్



పిల్లి గుడిసెలు బస్తీలో పర్యటిస్తున్న ఎమ్మార్వో జయశ్రీ, కార్పొరేటర్ కొత్తకాపు అరుణ

**సైదాబాద్, జూన్ 2 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్ పరిధిలోని పిల్లి గుడిసెలు బస్తీలో నివసిస్తున్న పేదలందరికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని సైదాబాద్ మండల తహశీల్దార్ జయశ్రీని, హౌజింగ్ బోర్డు అధికారులను కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి కోరారు. సోమవారం పిల్లి గుడిసెల్లో ఎమ్మార్వో, కార్పొరేటర్‌లు పర్యటించారు. ఈ కార్యక్రమంలో బస్తీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

**- చైర్మన్ మూత్తినేని వీరయ్య**



వికలాంగుల సంస్థ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న చైర్మన్ మూత్తినేని వీరయ్య, ఎండి శైలజా తదితరులు

**మలక్ పేట ,జూన్ 2 , ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుందని రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ మూత్తినేని వీరయ్య పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మలక్ పేట నల్గొండ చౌరస్తాలోని వికలాంగుల సహకార సంస్థ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండా ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. దివ్యాంగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శైలజ, జీఎం ప్రభంజన రావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి దిశగా తెలంగాణ రాష్ట్రం

**- చైర్మన్ చేకోలేకర్ లక్ష్మీ**



మార్కెట్లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న చైర్మన్ చేకోలేకర్ లక్ష్మీ , చిత్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్, ఇంచార్జ్ ఎస్ జి ఎస్ చిలుక నరసింహారెడ్డి, చేగురి వెంకటరమణ తదితరులు

**మలక్ పేట ,జూన్ 2 ,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకోలేకర్ లక్ష్మీ పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంచార్జ్ ఎస్ జి ఎస్ చిలుకా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మలక్ పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, డైరెక్టర్లు దుగ్గు జగదీష్, మాదారం కృష్ణ, కిషన్ సింగ్, అశోక్ గౌడ్, తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అధ్యక్షుడు చేగురి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి బట్కిరి వివేకానంద్ , నాయకులు లింగాల శ్రీనివాస్ గౌడ్, సత్య లింగం తదితరులు పాల్గొన్నారు.





ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లోని చింతచెట్ల వద్ద జెండా ఆవిష్కరణలో పాల్గొన్న అరవింద్‌శర్మ, నగేష్, సునీతరెడ్డి



చైతన్యపురి డివిజన్ ప్రభాత్‌నగర్ కాలనీలోని రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న విటల్‌రెడ్డి, మహేష్‌యాదవ్



చంపాపేటలో బిఆర్ఎస్ అధ్యక్షుడు రాజిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు



రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్కాజిగిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు



మల్కాజ్గిరి చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి సర్కిల్ బి ఆర్ యస్ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



రాష్ట్ర ఆవిర్భావ్ దినోత్సవ సందర్భంగా తూర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘ ప్రధాన కార్యాలయంలో జాతీయ జండాని టె స్కాబ్ వైస్ చైర్మన్ డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య ఎగరవేశారు.





రాష్ట్ర ఆవిర్భావ దినోతవం సందర్భంగా పెద్ద అంబర్ పేటలో వేడుకల్లో కమీషనర్, నాయకులు.



మలక్ పేటలో జాతీయ జెండాను ఎగురవేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్, చిత్రంలో డైరెక్టర్ కిషన్ నాయకులు లింగాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు





ముసారాంబాగ్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, చిత్రంలో భోనగిరి చంద్రశేఖర్, దండెం రాజశేఖర్ రెడ్డి తదితరులు



అజంపురా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పిస్తున్న మాజీ హోం మంత్రి మహమూద్ అలీ, చిత్రంలో నాయకులు తీగల అజిత్ రెడ్డి, భూమేష్, లాయక్ అలీ తదితరులు



అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు , తదితరులు



కమలానగర్ లో జెండా ఎగురవేస్తున్న కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి,



ఉప్పల్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జెండా అవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జెండా అవిష్కరిస్తున్న పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## భక్తాంజనేయ స్వామి పునః ప్రతిష్ట మహోత్సవం



**మల్కాజ్గిరి జూన్2,ప్రభాతవార్త :** శ్రీ హనుమాన్ దేవస్థానం శ్రీ సాంగ సపరివార సమేతంగా శ్రీ భక్తాంజనేయ స్వామి వారి పునః ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే కి దేవదాయ ధర్మదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి కే.వెంకన్న పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రధాన అర్చకులతో వేదమంత్ర అర్చనలతో ఆహ్వానించారు. మల్కాజ్గిరిలో పీఠాధిశ్వరులు,, వేద పండితులు, మంత్రోచ్ఛరణలతో, వారి సువర్ణ కమలములచే జరుపబడి న 400 సంవత్సరాల పైబడిన పురాతన శ్రీ ఆంజనేయ స్వామి పునర్నిర్మాణ శ్రీ హనుమాన్ దేవస్థానం శ్రీ సాంగ సపరివార సమేతంగా శ్రీ భక్తాంజనేయ స్వామి వారి పునః ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవం , కనుల పండుగగా ఆధ్యాత్మిక వాతావరణం కార్యక్రమాం లో పాలు పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కే వెంకన్న, ఎగ్జిక్యూటివ్ అథారిటీ డోనర్స్ డాక్టర్ చింతల మల్లేష్ గౌడ్, మండల రాధా కృష్ణ యాదవ్,ఎల్ల కనకయ్య, దేవాలయ కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్, జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి , జీకే హనుమంతరావు, చిన్న యాదవ్, శ్రీనివాస్ గౌడ్, హేమంత్ పటేల్, అరుణ్ రావు, శేఖర్ గౌడ్, నవీన్ యాదవ్, సుమన్ గౌడ్, సాయి గౌడ్, వంశీ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి, వినీత్ సందీప్ నిఖిల్ రెడ్డి, జనార్ధన్, మురళి,,అధిక సంఖ్యలో యువకులు మహిళలు భక్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీలో నిధులు లేక ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోతున్నాయి : కిషన్‌రెడ్డి



బస్తీ బాటలో స్థానికులచే వినతులు తీసుకుంటున్న కేంద్ర మంత్రి కషన్‌రెడ్డి తధితరులు

**తార్నాక, జూన్ 2 ప్రభాతవార్త :** జీహెచ్ఎంసీలో నిధులు లేక ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోతున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా తార్నాక డివిజన్‌లో ఆయన జీహెచ్ఎంసీ, జల మండలి, విద్యుత్ అధికారులతో కలిసి బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించి స్థానికులతో మాట్లాడి సమస్యలను తెలుసుకొని కొన్ని అప్పటికప్పుడే పరిష్కరించగా కొన్నింటిని త్వరిత గతిన పరిష్కరించాలని సంభందిత అధికారులను మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాంచారు. ఎక్కడ చూసినా రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలే కనిపిస్తున్నాయన్నారు. అంతకు ముందు లాలాపేట ఇందిరానగర్ బి కాలనీలో మంత్రి కిషన్ రెడ్డి బస్తీ కార్యక్రమాల్లో జీహెచ్ఎంసి అధికారులు, జలమండలి అధికారులు ,విద్యుత్ అధికారులు, పలు విభాగాల అధికారులు కేంద్ర మంత్రి వెంట ఉండి ప్రజల ద్వారా వస్తున్న సమస్యలను నోట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరంలో పౌర సేవలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు జీహెచ్ఎంసి అధికారులు సమస్యల పరిష్కారానికి దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీ సుభాష్, డీజీఎం సరిత, మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి, మాజీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, నాయకులు భరత్ గౌడ్, తార్నాక డివిజన్ అధ్యక్షులు ఉపేందర్ యాదవ్, వీరన్న, అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షురాలు గాజుల సౌందర్య, సుక్క గణేష్ ముదిరాజ్ పోచయ్య యాదవ్, కనకట్ల హరి, కందడి నాగేశ్వర్ రెడ్డి, యూ. శారద మల్లేష్, రాము వర్మ, జమ్మి కుంట వేణు, ఏడీఈ మహేష్ కుమార్, లాలాగూడ ఏఈ కిష్టయ్య, సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసిల్దార్ అరుణ, తదితరులు ఉన్నారు.

## అర్ధరాత్రి హంగామా చేస్తున్న యువకులకు పోలీసుల కౌన్సిలింగ్

**ఉప్పల్, జూన్ 2 ప్రభాతవార్త :** ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి హంగామా చేస్తున్న యువకులకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. సిఐ ఎలక్షన్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు పోలీసులు అర్ధరాత్రి రోడ్లపై హంగామా చేస్తున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చి స్టేషన్‌కు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సిఐ ఎలక్షన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచిన దుకాణదారులు, తినుబండరాల వ్యాపారులకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించి వేశారు. ఉప్పల్ మెట్రో షాపింగ్ మాల్, భగాయత్ పరిధిలో రాత్రి వేళ రోడ్డుకు అడ్డంగా వాహనాలు నిలిపి జన్మదిన వేడుకలు చేసుకుంటున్న యువకులను స్టేషన్‌కు తరలించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై హంగామా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ ఎలక్షన్‌రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఫిర్జాదిగూడలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ



పిర్జాదిగూడలో ఇందిరమ్మ ఇళ్ల పట్టా పంపిణీ చేస్తున్న కమిషనర్ త్రిల్లేశ్వరరావు ,మాజీ మేయర్ అమర్ సింగ్ తదితరులు

**మేడిపల్లి ,జూన్ 2 ప్రభాతవార్త ;** ఫిర్జాదిగూడ నగరపాలక సంస్థ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావు సమక్షంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మాజీ మేయర్ అమర్ సింగ్,మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి హాజరై అందజేశారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మాజీ కార్పొరేటర్లు కుర్ర శాలిని శ్రీకాంత్ గౌడ్,పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి ,బొడిగె స్వాతి కృష్ణ గౌడ్,బండారి మంజుల రవీందర్ , బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి ,మాజీ కోఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి , యూత్ నాయకులు చిలుముల అజయ్ రెడ్డి ఇతర నాయకులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, మున్సిపల్ అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## తెల్ల రేషన్ కార్డు దారులకు మూడు నెలల కోటా సన్న బియ్యం పంపిణీ



సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి

**సైదాబాద్, జూన్ 2 ప్రభాతవార్త:** అహార భద్రతా కార్డును కలిగిన ప్రతి ఒక్కరు తప్పని సరిగా మూడు నెలల రేషన్ కోటాను తీసుకోవాలని లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని పలు రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీని పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పేదలు కూడా సన్నబియ్యం తినాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెల్ల రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారని అన్నారు. మూడు నెలల కోటా ఒకేసారి ఇస్తున్నందున లబ్దిదారులు డీలర్లకు సహకరిస్తూ క్యూలైన్ పాటిస్తూ సన్నబియ్యం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలుసం శ్రీధర్‌గౌడ్, సుధీర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, నరేష్, శివ పాల్గొన్నారు.

### వంద రోజుల కార్యచరణ ప్రణాళిక ప్రారంభోత్సవం



**తుర్కయంజాల్, జూన్ 2( ప్రభాతవార్త)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం మున్సిపల్ కార్యాలయ సిబ్బంది సమక్షంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న వంద రోజుల కార్యచరణ ప్రణాళిక ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి, పురపాలక సంఘ పరిధిలో, తుర్కయంజాల్ చౌరస్తా నుండి మసాబ్ చెరువు బుద్ధ విగ్రహం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేయటం జరిగింది. ఈ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్యం,మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, శానిటేషన్ సిబ్బందికి హెల్త్ క్యాంప్‌లు, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించటం,ప్లాస్టిక్ నియంత్రణ,రెవిన్యూ రాబడి పెంచుకోవటం, వీధి కుక్కల నియంత్రణ, వనమహోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని కమిషనర్ అమరేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్, డి ఈ. బిక్షపతి, ఏఈ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ఓ శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ వినయ్, శ్రీధర్ రెడ్డి, బండారి శ్రీనివాస్, విద్యుత్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, మున్సిపాలిటీ సిబ్బంది,పాల్గొన్నారు.





వృద్ధులకు అన్నదానం చేస్తున్న మదర్ థెరిస్సా సొసైటీ సభ్యులు.

## ఏ.టైప్ క్వార్టర్స్, ఆలయ అభివృద్ధికి కృషి : ఆనంద్ రాజ్



ప్రమాణస్వీకారం చేస్తున్న ఏ.టైప్ క్వార్టర్స్, శ్రీ పోచమ్మ ఆలయ నూతన ప్రతినిధులు.

**వనస్థలిపురం. జూన్.2.ప్రభాతవార్త.** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఏ.టైప్ క్వార్టర్స్ సంక్షేమ సంఘం,శ్రీ పోచమ్మ దేవాలయ నూతన కమిటీ సభ్యులు ఆలయ ప్రాంగణంలో ప్రమాణస్వీకారం చేశారు ఏ.టైప్ క్వార్టర్స్ సంక్షేమ సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడు గాండ్ల ఆనంద్ రాజ్,కార్యదర్శి సతీష్ కుమార్,శ్రీ పోచమ్మ ఆలయ కమిటీకి ఎన్నికైన శ్రీనివాసరావు, సత్యనారాయణ ల చే ఎన్నికల నిర్వాహకులు బాల్ రెడ్డి,సత్తయ్య లు నూతన కమిటీ ప్రతినిధుల చే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, లగ్గోని శ్రీధర్ గౌడ్,వేములయ్య గౌడ్,కొలిశెట్టి సంజయ్ కుమార్ లు నూతన కమిటీ ప్రతినిధులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కాలనీ,ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తామని నూతన కమిటీ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో రాములు భాస్కర్ రాజు,రాజు నాయి పాల్గొన్నారు.

### చిన్నారులకు స్పోర్ట్స్‌కిట్స్ పంపిణీ : కార్పొరేటర్ చేతన



చిన్నారులకు స్పోర్ట్స్ కిట్స్‌పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కక్కిరేణి చేతన తదితరులు

**ఉప్పల్, జూన్ 2 ప్రభాతవార్త :** వేసవిలో చిన్నారులు ఆడుకునేందుకు క్రీడా సామాగ్రి పంపిణీ చేస్తున్నట్లు స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం చిన్నారులకు ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వేసవిలో చిన్నారుల కోసం జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పిల్లలు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని సూచించారు. క్రీడాకారులకు తగు చేయూత అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు చిన్నారులు, స్థానికులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డితో కాంగ్రెస్ నేతల బేటి



ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డితో బేటి అయిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నేతలు

ఉప్పల్, జూన్ 2 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన వేడుకలకు ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్, ఉప్పల్ సర్కిల్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గడ్డం రవికుమార్, తవిడబోయిన గిరిబాబు, మురళీగౌడ్ తదితరులు బేటి అయ్యారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. పార్టీ కోసం పనిచేసే వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.